క్లుప్తంగా

ఘనంగా సామూహిక సీమంతాలు



50వ డివిజన్‌లో సామూహిక సీమంతాలు నిర్వహించిన దృశ్యం

ఏలూరు (టూటౌన్): స్థానిక 50వ డివిజన్ పరిధిలోని ఎంఆర్‌సీ కాలనీ, భరత్ నగర్ 47, 48 అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. చిరుధాన్యాల వాడకం, మిల్లెట్స్, రాగులు, కొర్రలు, జొన్నలు, సజ్జలు, సాములు, గంట్లు వీటి ద్వారా ఆహారం ఎలా తయారు చేసుకోవాలో తెలియజేశారు. చిరుధాన్యాలతో కూడిన ఆహారం ప్రదర్శించారు. కార్యక్రమంలో ఏలూరు అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ ఎ.పద్మావతి, సూపర్ వైజర్లు ఎం.బేబి మౌనిక ప్రియ, కార్యకర్తలు డి.జయప్రద, కె.వసంతకుమారి, ఆయాలు బంగారమ్మ, తిరుమల పాల్గొన్నారు.

14 నుంచి వామపక్షాల ప్రజాందోళనలు

ఏలూరు (టూటౌన్): వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 30 వరకు ప్రజాందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు నాయకులు తెలిపారు. ఆర్ఆర్‌పేటలోని స్ఫూర్తి భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సీపీఐ, సీపీఎంల జిల్లా కార్యదర్శులు మన్నవ కృష్ణ చైతన్య, ఎ.రవి మాట్లాడారు. బీజేపీ కార్పొరేట్, మతోన్మాద, అప్రజాస్వామిక విధానాలను నిరశిస్తూ ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. మోదీ అధికారం చేపట్టాక దేశంలో అధిక ధరలు, నిరుద్యోగం తాండవిస్తోందని ఆరోపించారు. సమావేశంలో నాయకులు బండి వెంకటేశ్వరరావు, ఉప్పులూరి హేమ శకంర్, పి.కిషోర్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే మహిళల ఆర్థికాభివృద్ధి

కామవరపుకోట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితోనే మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. మూడో విడత ఆసరా పథకం అందుకున్న సందర్భంగా సోమ వారం తడికలపూడి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద రమేష్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రమేష్ మాట్లాడుతూ ఆసరా అంటేనే మహిళల కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి గొప్ప భరోసా అన్నారు. తు.చా. తప్పకుండా ప్రతి పథకం కూడా నేరుగా లబ్ధిదారులకు అందేలా సీఎం జగన్ కృషి చేస్తున్నట్టు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో 175 సీట్లను గెలుపించుకొని జగన్ మళ్లీ సీఎం అయ్యే విధంగా మద్దతు పలకాలని కోరారు.



ఏలూరు సెయింట్ థెరిస్సా స్కూల్ వద్ద 10వ తరగతి పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

పరీక్షా కేంద్రాల వద్ద కోలాహలం

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఏలూరు నగరంలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కోలాహలంగా మారాయి. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్షా సమయానికి ముందే విద్యార్థులు ఆయా కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులు ఆందోళనకు గురికాకుండా పరీక్షాలు ఏలా రాయాలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది వారికి వివరించారు.

– సాక్షి ఫొటో గ్రాఫర్, ఏలూరు



విద్యార్థుల హాల్‌టికెట్‌ను పరిశీలిస్తున్న మహిళా పోలీసు



ఏలూరు సెయింట్ థెరిస్సా పాఠశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు



కేపీడీటీ హైస్కూల్లో పరీక్ష రాసి సరిదిద్దుకుంటున్న విద్యార్థులు

చిన్నారికి సీఎంఆర్ఎఫ్ రూ.3 లక్షల చెక్కు అందజేత



చిన్నారి కుటుంబానికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

ఏలూరు రూరల్: బస్సు బోల్తా ఘటనలో గాయపడిన ఓ చిన్నారికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.3 లక్షలు మంజూరయ్యాయి. ఆదివారం మాదేపల్లి పంచాయతీ గురకులపేటలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి చిన్నారి తండ్రి పాస్యం నానికి చెక్కు అందజేశారు. ఇటీవల ఏలూరు మండలం మాదేపల్లి గ్రామస్తులు బస్సులో శబరిమల యాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. తిరుగు ప్రయాణంలో బస్సు బోల్తా పడడంతో అయ్యప్పలు గాయపడ్డారు. వెంటనే ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి స్పందించి ప్రభుత్వ సహకారంతో కేరళ అధికారులతో సంప్రదించి అయ్యప్పలకు వైద్య సేవలు అందేలా కృషి చేశారు.

అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే ఆళ్ల నాని

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించామని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. అభివృద్ధి పనులు, 23, 24, 28, 29 డివిజన్లలో గడపగడపకు కార్యక్రమంలో వచ్చిన వినతుల పరిష్కారంపై స్థానిక శ్రీరామ్‌నగర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన నగరపాలక సంస్థ అధికారులు, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. ఏలూరు 28వ డివిజన్ టైటస్ నగర్‌లో అదనపు తరగతి గదుల భవన నిర్మాణానికి రూ.10 లక్షలతో, 29వ డివిజన్ స్లమ్ ఏరియాలో పేదలకు కచ్చా డ్రెయిన్ నిర్మాణానికి రూ.1.40 లక్షలతో, తాపీ మేస్త్రీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, సేవలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళుతున్నామని నాని తెలిపారు. 28, 29 డివిజన్లలో అభివృద్ధి పనులకు రూ.35 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీధి లైట్లు పనిచేయని ప్రాంతాల్లో నాలుగు కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్న ఎలక్ట్రికల్ ఏఈ గిరిబాబును ఎమ్మెల్యే అభినందించారు. శనివారపుపేట 23, 24 డివిజన్ల పరిధిలో అభివృద్ధి పనులకు సుమారుగా రూ.45 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. 24వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు రూ.35 లక్షలు, 23వ డివిజన్‌లో రూ.10 లక్షలతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టాలని నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణను ఎమ్మెల్యే నాని సూచించారు. ఈ రెండు డివిజన్లలోనూ సుమారు 77 వినతులు, ఫిర్యాదు రాగా వాటిలో 70 శాతం పరిష్కరించామన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు, ముగురు, వర్షపు నీరు పేరుకుపోయి ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆయా డివిజన్లలోనూ శానిటేషన్‌పై ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని ఎంహెచ్‌ఓ డాక్టర్ మాలతికి సూచించారు. సమావేశంలో నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, తహసీల్దార్ సోమశేఖర్, డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాస్, ఎంహెచ్‌ఓ డాక్టర్ మాలతి, కార్పొరేటర్ ఉచ్చుల సుజిత, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు, పార్టీ నాయకులు బండారు కిరణ్‌కుమార్, కిలాడి దుర్గారావు, తోటకూరి కిషోర్, కొల్లిపాక సురేష్, తిరుపతి రావు, పీఓ కృష్ణమూర్తి, కార్పొరేటర్లు కలవకొల్లు సాంబ, మదిరి నిర్మల జేవియర్, సుంకర చంద్రశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ జక్కుల బెనర్జీ, వెంపటి స్టాలిన్, ఇంజినీర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఉన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే నాని

సమష్టి కృషితోనే అభివృద్ధి

పెదవేగి : అన్ని శాఖల అధికారుల సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యపడుతుందని తహసీల్దార్ ఎస్ నాగరాజు అన్నారు. పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం డ్వాక్రా మహిళా గ్రూపులతో మండలస్థాయి అధికారులు మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. జిల్లా అధికారుల ఆదేశాలతో మండలస్థాయిలో ఉన్న అన్ని శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొని, ఆశా శాఖలు అందిస్తున్న సేవలపై సమీక్షించి, అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందించే సంక్షేమ పథకాలు, వైద్య శాఖ ద్వారా పేదలకు అందించే సేవలు, పథకాలు, గృహనిర్మాణ శాఖ ద్వారా మంజూరయ్యే పథకాలు, విద్యుత్ శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, ఇంజినీరింగ్, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, ఎస్‌హెచ్‌జీ శ్రీనిధి, వంటి తదితర శాఖల అధికారులు ఆయా శాఖలపై సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ నాగరాజు, ఎంపీడీఓ జి రాజీమనోజ్, మండల సమైఖ్య ఏపీఎం బీ శరత్, మండల మెడికల్ ఆఫీసర్, ఏఈ హౌసింగ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

అకాల వర్షాలకు రైతులు అధైర్యపడొద్దు



ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: అకాల వర్షాలవల్ల తగిన పంట నష్టాలపై రైతన్నలు ఎవరూ ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే, రాష్ట్రఅధికార ప్రతినిధి, కొఠారుఅబ్బయ్యచౌదరి అన్నారు. పంట నష్టానికి పరిహారం ప్రభుత్వం అందజేస్తుందని ఆయన అన్నారు. రైతు పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నదాతలకు ఎటువంటి కష్టం వచ్చినా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటారని అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రైతు సంక్షేమం కోసం పనిచేస్తూ ఎప్పుడు పంటకు నష్టం కలిగినా అదే సీజన్‌లో చెల్లింపులు చేస్తూ రైతన్నలందరికీ తోడుగా నిలుస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇప్పటికే దెందులూరు నియోజకవర్గంలో పొగాకు, మొక్కజొన్న వంటి పంటలకు జరిగిన నష్టాల అంచనాలను వ్యవసాయ శాఖ సిద్ధం చేసిందన్నారు. వరితో పాటు ఇతర పంటలకు సంబంధించిన లెక్కలు సిద్ధమవుతున్నాయన్నారు. రైతులు సమీప రైతుభరోసా కేంద్రాలకు వెళ్లి సంబంధిత అధికారుల వద్ద పంట నష్టం వివరాలను నమోదు చేసుకునేలా అవకాశం కల్పించారన్నారు. ఆర్‌బీకేలో అధికారులను రైతులు సంప్రదించాలని ఈ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బంది కలిగినా, నేరుగా తనను సంప్రదించవచ్చని ఎమ్మెల్యే వివరించారు.

శివాజీ మహారాజ్ ఆదర్శప్రాయుడు



శివాజీ మహారాజ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): మానవీయ విలువల కోసం కృషి చేసిన శివాజీ మహారాజ్ ఆదర్శప్రాయుడని ఏబీవైఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ అన్నారు. స్థానిక నరసింహారావుపేటలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో సోమవారం సాయంత్రం శివాజీ మహారాజ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మహారాష్ట్రలో ఆయన మార్గదర్శకుడుగా నాటి ప్రజలకు నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో దళిత మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొరబండి బాబూరావు, కార్యాలయ ఇన్‌చార్జి పల్లా యేసేబు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల

దెందులూరు: గాలాయగూడెంలో గ్రామదేవత నాగాశ్వని అమ్మవారు ఉత్సవాల వాల్‌పోస్టర్లను ఆలయ చైర్మన్ పూజారి అన్నవరం, కమిటీ సభ్యులు, గ్రామస్తులతో కలిసి విడుదల చేశారు. ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు వైభవంగా మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు బీఆర్ అంబేడ్కర్

పెదపాడు: డాక్టరు బీఆర్ అంబేడ్కర్ దేశ ప్రజలకు ఆదర్శనీయులని డాక్టర్ వికాష్, డాక్టరు రాజ్యలక్ష్మి తెలిపారు. పాముప్పర్రులో కొండే జోషఫ్ తంబి ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టరు వికాస్, డాక్టరు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బత్తుల ఏసురాజు, తంబి పాల్గొన్నారు

కారు డ్రైవర్‌కు రెండేళ్ల జైలు

దెందులూరు: కారును నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్‌కు కోర్టు రెండేళ్లు జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించారని దెందులూరు ఎస్సై ఐ.వీర్రాజు తెలిపారు. దీనికి సంబంధించి ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2017 సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం గంటల సమయంలో చిన్నాల సులోచన, లక్ష్మీనాంచారమ్మ, లక్ష్మి జగదీశ్వరి, కుమారి, పాణ్యశ్రీ, విజయలక్ష్మి, షణ్ముఖ, డ్రైవర్‌తో కలిసి వారి గ్రామం నుంచి ఏపీ 07ఏఆర్ 2415 నంబరు గల స్కార్పియో వాహనంలో దెందులూరు మండలం కొవ్వలిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌కు వచ్చారు. తిరిగి అదే వాహనంలో మధ్యాహ్నం వారి స్వగ్రామం వెళ్లేందుకు బయలుదేరగా కుంతలకుంట చెరువు వద్దకు వచ్చేసరికి ముద్దాయి మద్యం మత్తులో అతివేగంగా నిర్లక్ష్యంగా కారు నడిపడంతో పక్కనే ఉన్న చెరువులోకి దూసుకుపోయింది. వాహనం నీటిలో మునిగిపోగా కారులో ఉన్న ఆరుగురు మృతి చెందారు. ముద్దాయి కారులో ఉన్న షణ్ముఖ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ కేసులో పలువురు సాక్షులను విచారించి ముద్దాయి పాలేటి కిరణ్ కుమార్‌కి రెండేళ్లు జైలు, రూ. 5 వేలు జరిమానా విధిస్తూ ఏలూరు వీ111 ఏడీజే కోర్టు ఎస్సీ,ఎస్టీ (పీఓఎ) యాక్ట్ కోర్టు జడ్జి ఎం. సునీల్‌కుమార్ తీర్పు చెప్పారు. కేసులో పీపీ శ్రీవాణిభాయి, డీఎస్పీ గోగుల వెంకటేశ్వరరావు దర్యాప్తు చేశారు. అప్పటి డీఎస్పీ ఈశ్వరరావు చార్జీషీటు దాఖలు చేశారు. ప్రస్తుత ఎస్సై వీర్రాజు, కోర్టు హెడ్‌కానిస్టేబుల్ వసంతరావు విచారణకు సహకరించారు.

రజక వృత్తిదారులను ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న కట్లయ్య

ఏలూరు (టూటౌన్): ఆర్థిక, సామాజిక రంగాల్లో వెనుకబడి, వృత్తిపరమైన సమస్యలతో ఇబ్బంది పడుతున్న రజక వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని రజక జన సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు చిలకలపల్లి కట్లయ్య కోరారు. స్థానిక సంఘ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్నాయగూడెం గ్రామంలో 100 సంవత్సరాల క్రితం ఏడెకరాల ఊర చెరువుని రజకులకు కేటాయించగా, వృత్తి చేసుకుని జీవిస్తున్నారన్నారు. ఇటీవల సదరు చెరువుకు బోర్ వేసేందుకు విద్యుత్ శాఖ ద్వారా సబ్సిడీని మంజూరు చేశారని తెలిపారు. అయితే చెరువు వద్ద కమ్యూనిటీ హాలు లేక రజకులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ నిధుల నుంచి కమ్యూనిటీ హాలుకు రూ.20 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా యువజన అధ్యక్షులు వితాల శ్రీనివాస్, గుంటుపల్లి నాంచారయ్య, తాళ్లూరి వెంకట రామారావు, బయ్యన్నగూడెంకు చెందిన లక్ష్మీప్రసన్న, కొమ్మంటి మురళి, కడెల్లి సుబ్బయ్య, జువ్వలపాలెపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత



ధ్యాన కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ధ్యానంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, మనిషి ఆరోగ్యం, ఐశ్వర్యం ఆహ్లాదంగా ఉంటాడని పిరమిడ్ మాస్టర్ గారపాటి శ్రీదేవి తెలిపారు. స్థానిక సత్రంపాడు విద్యావికాస్ రోడ్డులోని హరిహర అపార్ట్‌మెంట్‌లో పిరమిడ్ ధ్యాన కేంద్రంలో ధ్యానంపై అవగాహన కల్పించారు. అంతర్ముఖ సమారాధ్య బహిర్ముఖ సుదుర్లభ అంటే బయట ఎంత వెతికినా నేను కనబడనని, అంతర్ముఖం అయినే నేను నీలోనే ఉన్నానని పరమాత్మ తెలుపుతున్నాడని శ్రీదేవి వివరించారు. ఎవరి వయసు ఎంతో అన్ని నిమిషాలు ధ్యానం చేయడం ఫలితాలనిస్తుందన్నారు. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస కేంద్రీకరించడమేనని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్ మాజేటి శేషగిరి రావు, మాజేటి శ్యామల, పెరుమాళ్ల భాస్కర్, నామగిరి మంజులత, కూర్మాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మ్యాజిక్ ఇంకుడు గుంతలు ప్రారంభించాలి



ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న కాలనీల్లో ఇంకుడు గుంతలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పెదవేగి : జగనన్న కాలనీల్లో మ్యాజిక్ ఇంకుడు గుంతలు త్వరితగతిన ప్రారంభించాలని ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్ అన్నారు. సోమవారం పెదవేగి మండల పరిషత్ సమావేశ హాలులో ఇంకుడు గుంతల నిర్మాణంపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాజ్‌మనోజ్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో సిమెంట్ రోడ్లు, డ్రెయిన్‌లు నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు కాబట్టి, ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులు, వాడిన మురుగు రోడ్లమీదకు, పక్కవారి స్థలాల్లో మురుగు వెళ్లకుండా తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా ప్రతి ఇంటికి ఒక మ్యాజిక్ ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇంకుడు గుంతలకు సంబంధించిన సాంకేతిక సహకారాన్ని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అందిస్తారని చెప్పారు. ఈ ఇంకుడు గుంత పూర్తయిన తరువాత నిర్మాణ పూర్తి వివరాలు యాప్‌లో అప్‌లోడ్ చేస్తే రూ.5 నుంచి రూ.6 వేలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామని ఎంపీడీఓ తెలిపారు. ఈ ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని, రోడ్ల చెంతన, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకపోవడంతో దోమలు బెడద తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈ హౌసింగ్ నాగరాజు, పాల్గొన్నారు.

పంట నష్టం వివరాల నమోదు

పెదవేగి : మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు మొక్కజొన్న, జొన్న పంటలు దెబ్బతిన్నాయని ఏఓ ఎం ప్రియాంక తెలిపారు. సోమవారం మండల పరిధిలో అకాల వర్షం కారణంగా పంట నష్ట వివరాలను నమోదు చేసుకునేందుకు వ్యవసాయశాఖ అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ గత మార్చి 19, 20, 21 తేదీలో కురిసన వర్షాలకు పెదకడిమి, ముందూరు, గ్రామాల్లో 78 ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టం జరిగినట్లు గుర్తించామన్నారు. ఏప్రిల్ 1, 2 తేదీల్లో కురిసిన వర్షానికి వంగూరు, కొప్పాక, అంకన్నగూడెం, అమ్మపాలెం, కూచింపూడి, రాయన్నపాలెం, వేగివాడ, రాట్నాలకుంట గ్రామాల్లో 315 ఎకరాల్లో జొన్న, మొక్కజొన్న పంటల నష్టం జరిగిందని గుర్తించి నివేదిక తయారు చేస్తున్నామన్నారు. ఈ నివేదికను జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయానికి అందజేస్తామని ప్రియాంక తెలిపారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	18	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	20	చిక్కుడు కాయలు	40
వంకాయలు (కాంతులు)	22	చామదుంపలు	64
వంకాయలు (తెలుపు)	24	ములక్కాడలు	08-10
బెండకాయలు	30	కంద	44
పచ్చిమిర్చి	36	బీట్‌రూట్	30
కాకర కాయలు	34-38	కీరా దోస	30
బీరకాయలు	40	ఫ్రెంచ్‌బీన్స్	100
బీరకాయలు (పందిరి)	48	అల్లం	120
క్యాబేజీ	25	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	30	పాలకూర	10
దొండకాయలు	36	చుక్కకూర	10
బంగాళదుంపలు	20	తోటకూర	10
ఉల్లిపాయలు	20	గోంగూర	08
గోరుచిక్కుడు	48	పుదీనా	05
దోసకాయలు	30	బఠాణీ	56
ఆనబకాయ (1)	15	క్యాప్సికమ్	66
పొట్లకాయ(1)	15	చిలకదదుంప	30

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	35
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	33
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	41
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	14

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	26
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	23
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	24
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	28
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	20
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	27
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	34
ఏలూరు -తిరుపతి	16.00	4830	30
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	34